విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 11 జూన్ 2025

# బ్లాక్ హెల్త్ యూనిట్ తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం



ధర్మవరం, జూన్ 10 (అనంత ప్రభ )

ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా రెండు ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండల కేంద్రంలో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ మరియు తహసీల్దార్ కార్యాలయం నూతన భవనాన్ని మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మండల సా- ధయిలో ప్రాథమిక ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ద్వారా గ్రామీణ ప్రజలకు సమర్ధవంతమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 168 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా ధర్మవరం నియోజకవర్గానికి ప్రత్యేకంగా రెండు యూనిట్లను కేటాయించడం ప్రభుత్వ బాధ్యతాయుతమైన దృక్పథానికి నిదర్శనమన్నారు. అలాగే, ప్రజలకు రెవెన్యూ సేవలు సులభంగా, వేగంగా అందించేందుకు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయం ప్రారంభించబడింది. ఈ కార్యాలయం ద్వారా ప్రజల ఫిర్యాదులకు వేగవంతమైన పరిష్కారం లభిస్తుందని, రెవెన్యూలో పారదర్శకత మరింత పెరుగుతుందని మంత్రి గారు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి గత వైసీపీ పాలనను విమర్శిస్తూ, వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. కానీ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ం తెలుగుదేశం, జనసేన, బీజేపీల సహకారంతో ఏర్పడిన ప్రభుత్వం ం హామీలను అమలు చేస్తూ, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తోంది. ఇది ప్రజల ఆశీర్వాదంతోనే సాధ్యమవుతోందని స్పష్టం చేశారు. ఆరోగ్యరంగంలో తీసుకుంటున్న చర్యల గురించి వివరించుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2600 మందికి పైగా వైద్య సిబ్బందిని నియమించినట్లు, త్వరలోనే మరో 8000 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కానున్నదని మంత్రి గారు వెల్లడించారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని వైద్యసంస్థల్లో ఉపయోగించే డయాగ్నోస్టిక్ సామగ్రిలో 3200 ఐటెమ్స్ ం అందులో 6 %జు% స్కానర్లు కూడా ం ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కర్నూలులో రూ.24 కోట్ల వ్యయంతో లీనాక్స్ పరికరం సహాయంతో స్టేట్ క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభించడం ద్వారా క్యాన్సర్ చికిత్సను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా విలేజ్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి 3,336 భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ ప్రణాళికలు కేంద్ర ప్రభుత్వం సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాగుతున్నాయని అన్నారు. తాడిమర్రి మండల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కూడా మంత్రి సత్య కుమార్ యాదవ్ వివరించారు. వేసవి ప్రణాళికలో భాగంగా మండలంలో 10 కొత్త బోర్లు వేసినట్లు, రూ.3 కోట్ల వ్యయంతో 87 సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు, చిత్రావతి జలాశయం ముంపు బాధితులకు రూ.9.5 కోట్లు చెల్లింపులు చేసినట్లు తెలిపారు. అలాగే శివంపల్లి మరియు పినదరి గ్రామాల్లో ఆరో ప్లాంట్లు ఏర్పాటు చేయడం, తాడిమర్రి బాలుర వసతిగృహ మరమ్మతులకు రూ.14 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది. ధర్మవరం నియోజకవర్గం నా కుటుంబం లాంటిది. ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా, సమర్ధవంతంగా సేవలందించేందుకు నేను నిరంతరం కృషి చేస్తాను. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేయడమే నా ధ్యేయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ ఫైరోజు బేగం, ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో రంగారావు, డివై.డిఎంహెచ్ఓ సెల్వి సల్మాన్, డాక్టర్స్ హరిత, గోవర్ధన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్ తో ప్రగతి వైపు ఏపీ అడుగులు పడ్డాయి



అనంతపురం, జూన్ 10 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు తెలుగుదేశం యమ్.యల్.ఏ.దగ్గుపాటి ఆధ్వర్యంలో ఈరోజు డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. 11సంవత్సరాల భారతీయ జనతా పార్టీపై నగరంలోని ఒక ప్రైవేటు హోటల్లో వృత్తి నిపుణుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ తో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం తర్వాత ప్రజలు అన్ని ఆలోచించి ఎన్డీఏకి అధికారం ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఎన్నో వ్యవస్థలు విధ్వంసం అయ్యాయని గత ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని తీసుకోలేకపోయా- రన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధుల్ని వైసీపీ నాయకులు దారి మళ్లించారన్నారు. కానీ ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని డబుల్ ఇంజన్ సర్కార్ ఏడాది కాలంలోనే ఎంతో ప్రగతి సాధించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా 14 వేల 479 కోట్లు వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వంలో 82 కేంద్ర పథకాలు మళ్లీ పట్టాలెక్కాయన్నారు. రాష్ట్రంలో కొన్ని లక్షల మందికి చేకూరుతోంది, తాగునీటి సౌకర్యం, రహదారులు, అభివృద్ధి పనులకు ఊతం వచ్చిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వెనుకబడిన వర్గాలకు, మహిళలకు, శిశువులకు, గర్భిణులకు ప్రయోజనం కల్పించడమే కాకుండా, గ్రామాలలో అనేక వసతుల కల్పనకూ కేంద్ర పథకాలు ఉపయోగపడేవన్నారు. గతంలో జగన్ సర్కారు ఆ పథకాల పేరుతో నిధులు తీసుకుని దారి మళ్లించేసిందన్నారు. ఆ పథకాలకు రాష్ట్రవాటా ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించిందన్నారు. ఈ పరిస్థితుల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మళ్లీ రాష్ట్రంలో అభివృద్ధి దిశగా నడుస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాన పనులు వేగవంతం చేయండి


- అధికారులతో ప్రత్యక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- అవసరమైన పనులకు వెంటనే అంచనాలు సిద్ధం చేయాలి
- జలవనరుల శాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- పేరూరు ప్రాజెక్టు, జైకా నిధుల పై ప్రత్యేకంగా చర్చ



రాప్తాడు జూన్ 10 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాన పనులను వేగవంతం చేయాలని జలవనరుల శాఖ అధికారులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం మరియు ధర్మవరం డివిజన్లకు సంబంధించిన జలవనరుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రపంచబ్యాంక్ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, చెరువుల మరమ్మతులు, పునర్నిర్మానం, పునరుద్ధరణ కోసం అంచనాలు తయారు చేయడం వంటి వాటి గురించి చర్చించారు. ఈ సందర్భంగా చెరువుల పరిస్థితి గురించి అధికారులు ఎమ్మెల్యే సునీతకు వివరించారు. పేరూరు ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగంగా గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో మంజూరైన 22కోట్ల జైకా నిధులు వినియోగం, వివరాలు, బ్యాలెన్స్ 6కోట్ల నిధులు వినియోగం గురించి కూడా చర్చించారు. పేరూరు ప్రాజెక్ట్ గేట్ల మరమ్మత్తులకోసం మంజూరైన 1.21 కోట్ల నిధులు ఎంతవరకు వినియోగించారని ఆరా తీశారు. భారీ వర్షాలకు తెగిన కనగానపల్లి చెరువు నిర్మాణం, జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు డ్యాంకు సాగునీరు అందించే సాగునీటి కాలువ దుబ్బార్లపల్లి దగ్గర నుంచి నసనకోట చెరువుకు నీళ్లు ఇవ్వడానికి కాలువ త్రవ్వకం కోసం సర్వే నివేదిక వంటి వాటిపై కూడా ఆరా తీశారు. రామగిరి, కనగానపల్లి, రాప్తాడు మండలాలలో ప్రవహించే పండమేరు వాగుపై నెమలివరం దగ్గర మరియు అవసరం ఉన్నచోట చెక్ డ్యాం లు నిర్మాణం గురించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నడిమి వంక పరిధిలో రక్షణ గోడ నిర్మాణం గురించి చర్చించారు. రాప్తాడు నియోజకవర్గంలోని 32 చిన్న నీటిపారుదల చెరువుల మరమ్మతులు, పునర్నిర్మానం, పునరుద్ధరణ కోసం ఆర్.ఆర్.ఆర్. స్కీమ్ కింద 19 కోట్లతో ఎస్టిమెట్స్ పంపామని అధికారులు వివరించారు. 7.50 కోట్ల ఏపీ ఐ ఐ ఏటీపీ నిధులనుంచి మంజూరైన గొందిరెడ్డిపల్లి , బొమ్మేపర్తి, కందుకూరు, మదిగుబ్బ, బి.యాలేరు చెరువుల మరమ్మతులు గురించి చర్చించారు. వర్షాకాలం నేపథ్యంలో చెరువుల పటిష్టత గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలన్నారు. అవసరమైన వాటికి అంచనాలు సిద్ధం చేస్తే.. సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు చేపట్టేలా చేస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు

# పంటఋణాలు సకాలములో రెన్యూవల్ చేసివడ్డీరాయితీని అందించాలి



శింగనమల, జూన్ 10 (అనంత ప్రభ)

రైతులకు సాగుకోసము అధికపెట్టుబడులుఅయిన సేద్యపుఖర్చులు,విత్తనాలు,ఎరువులు,పురుగుమందులు, కుటుంబ జీవన ఖర్చులు అధికమవుతున్నందునసరైన వర్షాలు కురవక,పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల పాలై ఆత్మహత్యల వైపు మల్లుతున్నారు ఒకపక్క ప్రైవేటు వ్యక్తుల దగ్గర ప్రైవేట్ ఫైనాన్సో మరోపక్క బ్యాంకులలో ఋణాలు తీసుకొని సకాలంలో చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు,అందువలన బ్యాంకులు సబ్సిడీ ఋణాలు పాడిపశువులకు, గొర్రెలకు ,మేకలకు , చేనేత కార్మికులకు, చేతివృత్తులకు సబ్సీడీఋణాలు ఇవ్వకపోవడం వల్ల ప్రైవేటు వ్యక్తుల దగ్గర నుండిఅప్పులు తీసుకొని అప్పులు పాలవుతున్నారు కావున ఇప్పటికైనా స్పందించి అన్ని వర్గాల వారికి సబ్సిడీలతో ఋణాలు అందించాలని కోరుచున్నాం మరి ముఖ్యంగా కొన్ని ఇబ్బందులు వలన సకాలంలోచెల్లించ లేని ఋణాల అకౌంట్లను హోల్డ్ లో పెట్టడం ఖాతాదారులు ఇబ్బందులు గురి చేయడం ఏపీ రైతుసంఘము ద్వారా ఖండిస్తున్నాం. ఇప్పటికైనా హోల్డ్ లో పెట్టిన ఖాతాలను రెగ్యులైజ్ చేయాలనిఏపిరైతుసంఘముద్వారా డిమాండ్ చేస- ్తున్నాం.

డిమాండ్లు!

1) బ్యాంకు లబ్ధిదారుల ఖాతాలను హోల్డ్ లో నుండి తీసివేసి రెగ్యులర్ చేయాలి.

2) రైతుల తీసుకున్న ఋణాలు అన్నిటిని సకాలంలోనే రెన్యువల్ చేసి వడ్డీ రాయితీని వర్తింప చేసి,వెబ్ ల్యాండ్ అధారంగా ఋణాలు ఇవ్వాలి,

3) రైతుల ఋణాలను స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారము ఋణ మొత్తాన్ని పెంచి 5లక్షలవరకుపంటఋణముఅందించాలి

4)కౌలు రైతులకు ఋణాలు మంజూరు చేయాలి.

5) పాడి పశువులకు గొర్రెలకు మేకలకుఋణసౌకర్యము కల్పించాలి .

6)చేనేత కార్మికులకు చేతివృత్తుల వారికి ఋణాలు అందించాలనిఅంధ్రప్రదేశ్ రైతుసంఘముద్వారా డిమాండ్ చేస్తున్నాము.

ఈకార్యక్రమములో శింగనమలరైతుసంఘమునీ- యోజకవర్గఅధ్యక్షులు మధుయాదవ్, చేనేతకార్మికసంఘముమండలకార్యదర్శి చేనేతమధు, వ్యవసాయకార్మికసంఘముమండలకార్యదర్శి మునిస్వామి,నార్పలరైతుసంఘముమండలకార్యదర్శి లలితమ్మ,మరియుజయరాంనాయక్,కుళ్ళాయప్ప,కిష్టా నాయక్,నల్లప్పతదితరులుపాల్గోనడమైన

# క్లాక్ టవర్ వద్ద నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు





అనంతపురం, జూన్ 10 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కేంద్రంలో టవర్ క్లాక్ వద్ద హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా టిడిపి జిల్లా అధికారిక ప్రతినిధి సరిపుటి రమణ తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వ- రూప తదితరుల ఆధ్వర్యంలో క్లాక్ టవర్ వద్ద నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధికారిక ప్రతినిధి సరిపుటి రమణ తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వ- రూప తదితరులు మాట్లాడుతూనందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా నేడు ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని నందమూరి బాలకృష్ణ హిందూపురం ఎమ్మెల్యేగా క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్గా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అదేవిధంగా నేడు పద్మభూషణ్ అవార్డు కూడా నందమూరి బాలకృష్ణకు రావడం తమకెంతో ఆనందంగా ఉందని సరిపుటి రమణ స్వరూపా తదితరులు పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో నాయకులు నారాయణ స్వామి యాదవ్ మణికంత బాబు మున్నానగర్ రమేష్ సరళ చరిత నాయుడమ్మ పూల బాషా రజాక్ రాంబాబు చేపల హరి కరణం సత్తి హరి నూర్ తదితరులు పాల్గొన్నారు

# డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ నేతృత్వంలో ధర్నా



అనంతపురము, జూన్ 10 (అనంత ప్రభ )

రాష్ట్ర వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహం వద్ద, జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారి నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు రాజ్యంగా రచయిత డా.బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలలతో నివాళులు అర్పించి, నల్ల బ్యాడ్జీలు ధరించి విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ అంబేద్కర్ గారు రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి జీవించే హక్కు కల్పించారని, కానీ రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు రోజు రోజుకు భద్రత కరువైందని, దీనికి కూటమి ప్రభుత్వం భాద్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏదైనా ప్రజా సంక్షేమం కోసం పాలన సాగించాలని, అలాంటిది ప్రస్తుతము రాష్ట్రంలో మహిళల రక్షణ అగమ్యగోచరంగా ఉందని, ఆడపిల్లల తల్లితండ్రులు పిల్లలను బయటకు పంపడానికి ఆలోచించే దుస్థితి ఏర్పడిందని దీనికి ప్రభుత్వం పూర్తి భాద్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు శ్రీమతి మంగమ్మ గారు, అనంతపురము నగర పాలక సంస్థ డిప్యూటి మేయరు శ్రీమతి వాసంతి సాహిత్య గారు మరియు వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

